చిన్నారికి పోలియో చుక్కలు వేసి, కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

పాన్‌బజార్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సికింద్రాబాద్‌లో చిన్నారులకు చుక్కల మందు వేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

# పోలియో రహిత సమాజం కోసం కృషి

**మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్**

బేగంపేట్, మార్చి 3: పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రాంగోపాల్ పేట్ డివిజన్‌లోని పాన్‌బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఐదేండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి బంగారు జీవితాన్ని ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సౌకర్యాలు, సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. పేషంట్స్‌తో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, జిల్లా ఉప వైద్యాధికారి జయశ్రీ, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

### సికింద్రాబాద్‌లో..

**సికింద్రాబాద్:** సికింద్రాబాద్‌లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయ్యింది. సికింద్రాబాద్ పరిధిలోని అడ్డగుట్ట, సీతాఫల్‌మండి, తార్నాక, మెట్టుగూడ, బౌద్ధనగర్ తదితర డివిజన్ల పరిధిలో వైద శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాల్లో ప్రజలు పాల్గొని చిన్నారులకు చుక్కల మందులు వేయించారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంతో పాటు పలు చోట్ల కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు చుక్కల మందు వేశారు. వివిధ కార్యక్రమాల్లో డివిజన్ కార్పొరేటర్లు హేమ, శైలజ, ప్రసన్నలక్ష్మి పాల్గొని చిన్నారులకు చుక్కల మందు పంపిణీ కార్యక్రమాలను ప్రారంభించారు.

### 134 కేంద్రాల్లో..

**అమీర్‌పేట్:** పట్టణ ప్రాథమిక కేంద్రం అమీర్‌పేట్ క్లస్టర్ పరిధిలో పల్స్ పోలియో చుక్కల శిబిరాలు విజయవంతమయ్యాయి. ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన శిబిరాలు సాయంత్రం 6 వరకు కొనసాగాయి. క్లస్టర్ పరిధిలో 134 కేంద్రాల్లో పోలియో చుక్కలు వేశారని అమీర్‌పేట్ ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ రేవతి తెలిపారు. ఈ శిబిరాల్లో ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు, వలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సేవలందించారని, రికార్డుల ప్రకారం ఈ శిబిరాల్లో మొత్తం 22,905 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉందని, వీరితో పాటు రికార్డుల్లో లేని ఇతర చిన్నారులకు కూడా చుక్కలు వేస్తారన్నారు. జ్వరం వంటి సమస్యలతో ఉన్న చిన్నారులకు ఆదివారం పోలియో చుక్కలు వేయని పక్షంలో అటువంటి వారి కోసం సోమ, మంగళవారాల్లో తమ సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.

### చిలకలగూడలో

**సికింద్రాబాద్:** పల్స్ పోలియో కార్యక్రమంలో ఆదివారం కార్పొరేటర్ హేమ పాల్గొన్నారు. చిలకలగూడ, శ్రీనివాస్ నగర్ యూపీహెచ్ ఎస్‌లో పల్స్ పోలియో కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ సక్కుబాయి పాల్గొన్నారు.

### వాడవాడలా పల్స్ పోలియో

**ఉస్మానియా యూనివర్సిటీ / అడ్డగుట్ట:** పోలియోను తరిమివేసేందుకు చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం తార్నాక, బౌద్ధనగర్, అడ్డగుట్ట, మెట్టుగూడ డివిజన్లలో విజయవంతమైంది. తార్నాక డివిజన్‌లోని లాలాపేట పట్టణ ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రంలో కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్, మెట్టుగూడ డివిజన్‌లోని విజయపురి కాలనీ, మెట్టుగూడ, దూదిబావి, చింతబావి ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్పొరేటర్ రాసురి సునీత పోలియో చుక్కలు వేశారు.

### బొల్లారంలో

**బొల్లారం:** పల్స్ పోలియో సందర్భంగా బొల్లారం రిసాల బజార్‌లోని పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న వార్డు అధ్యక్షుడు కేజీ రవి కుమార్, ఉదయ్ కిరణ్

బేగంపేట్‌లోని పాటిగడ్డలో ప్రభుత్వ వైద్యశాలలో పోలియో చుక్కలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి

రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ చీర సుచిత్ర

ఎస్.ఆర్.నగర్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బంది

పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ రాసురి సునీత



బౌద్ధనగర్‌లో పోలియో చుక్కలు వేయించుకుంటున్న చిన్నారి

పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ హేమ

### సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత..



కంటోన్మెంట్ ఐదో వార్డు మహాత్మాగాంధీ నగర్‌కు చెందిన కె. స్వామికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.60 వేల చెక్కు మంజూరు అయింది. ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు పెద్దాల నర్సింహ, బీఆర్ఎస్ నాయకులతో కలిసి చెక్కును బాధితుడు స్వామి ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో బస్తీ వాసులు జి. సత్యనారాయణ, కనకయ్య, లింగం, మొగులయ్య, యాదగిరి, కాసీం, అభిషేక్ పాల్గొన్నారు.

**- మారేడ్‌పల్లి, మార్చి 3**

## స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ

బన్సీలాల్‌పేట్, మార్చి 3 : పద్మారావు నగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్ల పక్కన నిరాశ్రయులు, అనాథలకు దుస్తులు పంపిణీ చేశారు. పాదచారులకు అంబలి, తాగునీటి ప్యాకెట్లు అందజేశారు. వేసవిలో నగరంలో ఎండలు తీవ్రంగా ఉండడం వలన, తాము ప్రతి ఆదివారం అంబలి పంపిణీ చేస్తామని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు.

## లష్కర్ జిల్లా ఏర్పాటుకు కృషి

రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు

సికింద్రాబాద్, మార్చి 3 : లష్కర్ జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ హామీ ఇచ్చారు. ఆదివారం ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని ఆయన కార్యాలయంలో లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీనకు వినతిపత్రం అందజేశారు. లష్కర్ జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. స్పందించిన రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ జిల్లా ఏర్పాటు విషయం పార్టీ పరిశీలిస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి జిల్లా ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాలరాజ్ యాదవ్, ఉపాధ్యక్షులు శైలేందర్, కృష్ణ ముదిరాజ్ పాల్గొన్నారు.

### గ్యార్వీ ఉత్సవాలు..

రాంగోపాల్‌పేట్ డివిజన్ నల్లగుట్ట సీ లైన్‌లో ఆదివారం దర్గా కమిటీ ఆధ్వర్యంలో పీర్ హాజ్రత్ సయ్యద్ గులాం అలీ ఫా క్వాద్రీ ఉర్స్-ఎ-ఫరిఫ్లో గ్యార్వీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్‌పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్ పాల్గొని ప్రార్థనలు చేశారు.

**- బేగంపేట్, మార్చి 3**

## వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



నీటి తొట్టెలను ఏర్పాటు చేస్తున్న ఓయూ విద్యార్థులు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 3: వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత అని ఓయూ విద్యార్థి నాయకులు అన్నారు. జాతీయ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవాన్ని ఉస్మానియా యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించారు. లైబ్రరీ ఉద్యోగులు ఇస్లావత్ వెంకన్న, బానోత్ శ్రీను, అనీశ్ ఆధ్వర్యంలో వన్యప్రాణులను సంరక్షించుకోవాల్సిన అవసరంపై వివరించారు. ప్రతీ ఏటా వేసవిలో దాహం తట్టుకోలేక కొన్ని లక్షల పక్షులు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఎండలు బాగా ఉండడంతో వాటి సంరక్షణ కోసం 3 నీటి తొట్టెలు, ఆహార ధాన్యాలు సమకూర్చామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాజ్‌కుమార్, రవితేజ, రాజేందర్, వెంకటేశ్, శశికుమార్, నవీన్, జలంధర్ పాల్గొన్నారు.

## పీఈటీ పోస్టులను తక్షణమే పెంచాలి

ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 3: మెగా డీఎస్సీలో తక్షణమే పీఈటీ పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తూ స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు శాగంటి రాజేశ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షను చేపట్టారు. పోలీసులు దీక్షను భగ్నం చేసి, విద్యార్థులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా, విద్యార్థి నాయకులు పీఎస్‌లోనూ తమ దీక్షను కొనసాగిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో దీక్ష వేసేందుకు ప్రయత్నించగా టెంట్ వేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అనుమతి లేదని చెబుతూ అడ్డుకున్నారు. అయినా విద్యార్థులు వెనక్కి తగ్గకుండా, ఎండలో దీక్ష ప్రారంభించారు. మూడు గంటల తర్వాత పోలీసులు దీక్షను భగ్నం చేస్తూ, వారిని పీఎస్‌కు తరలించారు.

### 182 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్..

శాగంటి రాజేశ్ మాట్లాడుతూ.. పీఈటీ పోస్టులు 1600 ఉండగా..182 పోస్టులను మాత్రమే నోటిఫికేషన్‌లో పేర్కొనడం బాధాకరమన్నారు. తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్‌ను సవరించి, నూతన నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెంచకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. దీక్ష చేస్తున్న విద్యార్థి నాయకులకు ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. సత్యనారాయణ నిమ్మరసం అందజేసి దీక్షను విరమింపజేశారు.

## విరగబూసిన టబెబుయా ఆరియా



మేడ్చల్, మార్చి 3: శిశిరం పోయి వసంత రుతువు వచ్చేసింది. మేడ్చల్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో హరిత హారంలో భాగంగా రోడ్ల పక్కన నాటిన టబెబుయా ఆరియా చెట్లకు విరబూసిన ప్రకాశవంతమైన పసుపు రంగుపూలు ప్రకృతి ప్రియులకు స్వాగతం పలుకుతున్నాయి. బిగ్నోనియాసి మొక్కలకు టుంబానికి చెందిన టబెబుయా ఆరియా అందం మనస్సును దోచేస్తుంది. సాధారణంగా కరేబియన్ ట్రంపెట్ ట్రీ, సిల్వర్ ట్రంపెట్ ట్రీ, ఎల్లో టబెబుయాగా పిలిచే ఈ చెట్టుకు మార్చి-ఏప్రిల్ మధ్య పుష్పిస్తాయి. ఫలాలు కాస్తాయి.

## ముగిసిన పుట్‌బాల్ టోర్నమెంట్

కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరి పుట్‌బాల్ క్రీడా మైదానంలో యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం కార్డినల్ రెండవ కార్డినల్ కప్ టోర్నమెంట్ ముగింపు పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీజేపీ సీనియర్ నాయకులు ఈటల రాజేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అద్దంకి దయాకర్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు లూయిస్, ప్రధాన కార్యదర్శి మైఖేల్, రేమండ్ హర్‌వుడ్ పాల్గొన్నారు.

**- బొల్లారం, మార్చి 3**

# క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

క్రీడాకారులకు కరచారం చేస్తూ అభినందిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్..**

మారేడ్‌పల్లి, మార్చి 3 : క్రీడాకారులు ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మోండా డివిజన్ ఆదయ్యనగర్ క్రీడా మైదానంలో కాసాల రామస్వామి లక్ష్మీదేవి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఒక రోజు వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే తలసాని ప్రారంభించారు. ముందుగా క్రీడాకారుల పరిచయం అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పోటీలు నిర్వహించడంపై నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి పోటీలను క్రీడాకారులు వేదికగా చేసు కొని రాష్ట్ర, జాతీయ, ఉన్నత స్థాయి పోటీలకు హాజరయ్యే విధంగా అర్హత సాధించాలని సూ చించారు. ఈ పోటీల్లో బాయ్స్, గర్ల్స్ టీమ్‌లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో నిర్వాహకులు, ఆదయ్య నగర్ వాలీబాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దినేశ్ ఆనంద్, సెక్రటరీ విజయానంద్, మల్లేశ్, భీమ్‌రావు, త్రిభువన్ పాల్గొన్నారు.

## పౌరులు బాధ్యతగా ఉండాలి

'బాధ్యత' సినిమా టీజర్‌ను విడుదల చేసిన ఏసీపీ జైపాల్‌రెడ్డి

బన్సీలాల్‌పేట్, మార్చి 3 : పౌరులు బాధ్యతగా వ్యవహరిస్తే సమస్యలు రావని చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి అన్నారు. సినీ కొరియోగ్రాఫర్ సి.కుమార్ స్వీయ నిర్మాణ, దర్శకత్వంలో రూపొందిస్తున్న 'బాధ్యత' సినిమా టీజర్‌ను ఆదివారం పద్మారావు నగర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఏ సంస్థ ఓటీపీలను అడగవని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ కామేశ్వరి, దర్శక, నిర్మాత సి.కుమార్, మాటలు, పాటల రచయిత బోయిన భాస్కర్, సంగీత దర్శకుడు విష్ణుకిశోర్, నటీనటులు సుధాజైన్, విశ్వజ, సాక్షి శ్రీనివాస్, కిరణ్, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ

ఎస్ఎఫ్ఐ ఓయూ నూతన అధ్యక్ష, కార్యదర్శులు దాసరి రవి, రవినాయక్

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 3 : ఉస్మానియా యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా దాసరి రవి, కార్యదర్శిగా రవినాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారితో పాటు ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, సాయికిరణ్, శ్రీకాంత్, అజయ్, సహాయ కార్యదర్శులుగా కృష్ణ, నిహారిక, శ్రీధర్, శిరీష, ప్రశాంత్, కమిటీ సభ్యులుగా శ్రీను, హుస్సేన్, రాజ్‌కుమార్, విజయ్, అశ్విని, సృజన, రాజు, సందీప్, పవన్‌కల్యాణ్‌లను ఎన్నుకున్నారు.

## తైబజార్ వేలం రూ. 3.23లక్షలు

కీసర, మార్చి 3: కీసరగుట్ట మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్ట తైబజార్ వేలం రూ.3.24లక్షలకు కీసరగుట్ట ఆలయ ధర్మకర్త రాగుల రమేశ్ ముదిరాజ్ దక్కించుకున్నారు.

## సిల్వర్ జూబ్లీ వేడుకలు

ప్రతిభ చాటిన చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

అమీర్‌పేట్, మార్చి 3 : బల్కంపేట రేణుక నగర్‌లోని ది హోలీక్రాస్ హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఉమియా పటిదార్ సమాజ్ భవనంలో నిర్వహించారు. కరస్పాండెంట్, సెక్రటరీ దీప్తినాయుడు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు సినీ దర్శక, నిర్మాత త్రినాథరావు నక్కిన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వేడుకల్లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ విద్యా సంవత్సరానికి స్కూల్ కెప్టెన్‌గా సూర్యవంశీ అభిలాష్ ఎంపికయ్యారు. చదువు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చాటిన చిన్నారులకు అతిథులు విశ్రాంత లేబర్ కమిషనర్ పద్మ మునీంద్ర శెట్టి, సీతారామ రాజు బహుమతులు అందజేశారు.

## మాథుర్ విద్యాలయ వార్షికోత్సవం

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు

సికింద్రాబాద్, మార్చి 3 : నామాలగుండులోని బీఎన్ఆర్ గార్డెన్‌లో మాథుర్ విద్యాలయ హైస్కూల్ 11వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఎమ్మెల్సీ వాణీదేవి, కేంద్ర మాజీ మంత్రి డా. సముద్రాల వేణుగోపాల చారి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి కార్పొరేటర్లు హేమ ,శైలజ, సైక్లింగ్ వెలెడ్రోమ్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ గోకుల్ మాస్టర్, గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వై. రామారావు, హిందూస్తాన్ స్కౌట్స్, గైడ్స్ సెక్రటరీ సంజిత్ నాయుడు, సోషల్ ఎంట్రప్రెన్యూర్, మూవీ ఆర్టిస్ట్ లయన్ డాక్టర్ వీణాసరస్వతి , స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ప్రసాద్, ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. సైక్లింగ్‌లో రాణిస్తున్న పాఠశాల విద్యార్థులకు రూ.50 వేల ఆర్థిక సహాయం ప్రకటించారు.